వారసుడు

ఎం. రాములు

"చూడు రజనీ, నీ చిన్నప్పటి కోరిక కాదనలేక, చిన్నారి నీ మనస్సును నొప్పించలేక, నీకు భరత నాట్యం నేర్పించాను. అది కేవలం నీ సంతృప్తికి మాత్రమే." "నాన్నా! భరతనాట్యం ఒక కళ. కళను ఆరాధించడం తప్పంటావా? మన దేశం మొదటి నుంచి కళలకు పుట్టిల్లే కదా! కళలను పోషించే వారు లేనంత మాత్రాన కళలు కాలగర్భంలో కలసి పోవాల్సిందేనా?" ఆవేశంతో ప్రశ్నించింది రజని.

"ఒరేయ్! గుర్నాథం ఆగు! ఇన్నేళ్ళు మన స్నేహాన్ని అకారణంగా ఎందుకలా తుంచేస్తున్నావ్‌రా! నువ్వు కావాలనే మొహం చాటేసుకుని తిరుగుతున్నావ్. నేనేం తప్పు చేశానో చెప్తేనేగానీ నిన్ను కదలనివ్వను" అన్నాడు రామనాథం.

"ఇక నిజం చెప్పక తప్పేటట్టు లేదని నిర్ణయించుకున్న గుర్నాథం. "మరేం లేదురా నువ్వీ మధ్య కవితలు రాస్తున్నావని తెలిసి..." అంటూ అసలు నిజాన్ని బయటపెట్టాడు.

రాజారావు ప్రభుత్వ కార్యాలయంలో సూపరింటెండెంటుగా ఉద్యోగం చేస్తున్నాడు. అతనికి రజని, రంజిత అనే ఇద్దరు కూతుళ్ళు. రజని చిన్నప్పటి నుండి నృత్యం అంటే చాలా ఇష్టపడటం వల్ల తండ్రి రజనిని కాదనలేక భరతనాట్యం నేర్పించాడు. రజని భరతనాట్యంలో కేవలం తన కళాశాల వార్షికోత్సవంలోనే కాక, జిల్లా సాంస్కృతిక కార్యక్రమాల్లో తనదంటూ ఓ ప్రత్యేకతను నిలుపుకుంది. ప్రస్తుతం డిగ్రీ చేస్తున్నది.

రజని చెల్లెలు రంజిత, చదువుపైనే మక్కువ కాని, కనీసం డిగ్రీ వరకు చదివి సంసార జీవితం గడపాలనే ఆశ పెట్టుకుంది. ఆమె ప్రస్తుతం ఇంటరు రెండవ సంవత్సరంలో ఉంది.

రజని ప్రోగ్రాముల గురించి రాజారావు లోలోన కుములుతూ ఉండేవాడు. వయసులో ఉన్న అమ్మాయి నృత్య కార్యక్రమాల్లో ఒంటరిగా, ధైర్యంగా తిరగడం ఇష్టం లేక ఒక రోజు రజనితో-

"చూడు రజనీ, కళలను ఆరాధించటం తప్పు గాదు. కాని నాటి పరిస్థితులు వేరు, నేటి పరిస్థితులు వేరు. ముఖ్యంగా ఈ నృత్య ప్రదర్శనలంటే - స్త్రీ బహిరంగంగా పది మంది ముందు తన కళా ప్రదర్శన చేయాల్సి ఉంటుంది. కాని కళను కళగా స్వీకరించే వారెందరుంటారు? కళను ఆనందానికి, స్వార్థానికి ఉపయోగించుకొనేవారే ఎక్కువ. చూడు, నీవా వయసులో ఉన్న ఆడ పిల్లవు. మీ అమ్మ - రామలక్ష్మి ఇల్లు వదలి వెళ్ళే అలవాటు లేనిది. నేనా ఆఫీసుకు రోజూ అతుక్కుపోవాల్సిందే" అని తండ్రి అంటూ ఉండగానే రజని జవాబు చెబుతూ "అంటే నాన్నా - నా మీద నీకు నమ్మకం లేదా? నా మనస్సు నీ కర్థం కాలేదా?"

"కాదు రజనీ, ప్రతి తండ్రి తన కూతుర్ని నమ్ముతాడు. కాని నీకు పెళ్ళి కావల్సి ఉంది. రేపు నీకు కాబోయే భర్త ఈ కళను ఆదరిస్తాడని ఏమి నమ్మకం? నేటి సమాజంలో ఆడది ఒంటరిగా ఉంటే వంద అనుమానాలు. కాలం కూడా అనుమానాలకు అవకాశమిస్తుంది. దయచేసి ఇక నీవు ఆ నృత్య ప్రదర్శనలను, డిగ్రీ పూర్తి కాగానే వదిలేసి ఒక సంసార జీవితంలో అడుగు పెడ్తే అదే నాకు పది వేలు తల్లీ.

అని తన హృదయంలోని ఆవేదనను వెళ్ళబోసుకున్నాడు రాజారావు.

"అంటే, నాకు పెళ్ళి కాదని మీ భయమా? పెళ్ళి అయితే నా భర్త నన్ను అనుమానిస్తాడనా? ఎందుకు నాన్నా అంత దిగులు?" అని ధైర్యంగా అడిగింది రజనీ.

"చూడు రజనీ, ఇక నేను నీతో వాదనలు చేయలేను. నీ మేలు కోరి నా ఆలోచనలు నీ ముందుంచాను. నీ భవిష్యత్తును నిర్ణయించుకునే అధికారం నీకుంది. కాని రాబోయే పరిణామాలు శుభం జరిగితే నాకు అంతకన్నా సంతోషం లేదు" అని తండ్రి తనను తానేదార్చుకున్నాడు.

"నాన్నా నా భవిష్యత్తుపై నాకు నమ్మకం ఉంది. నువేమీ దిగులు చెందకు. 21 వ శతాబ్దంలో కూడా ఆడదానికి స్వాతంత్ర్యం లేదంటే ఎవరూ నమ్మరు. నా భవిష్యత్తు నాకు వదిలేయండి. మీరు తల వంచే పనులేవీ ఈ జన్మలో చేయను."

అని రజని తండ్రికి ధైర్యం చెప్పింది.

రజని డిగ్రీ పూర్తి అయింది. రంజిత డిగ్రీలో చేరింది. ఆంధ్రదేశమంత రజనీ నృత్య ప్రదర్శనలకు నీరాజనం పట్టింది. రజనికి తన కోరిక నెరవేరింది. కాని అప్పుడప్పుడు తన పెళ్ళి గుర్తుకు వస్తుంది. ఒకసారి విజయవాడలో జరిగిన నృత్య ప్రదర్శన ముగింపు తర్వాత ఓ వ్యక్తి తనను తానిలా పరిచయం చేసుకున్నాడు.

"ఏమండీ, నా పేరు కిరణ్. గత సంవత్సరమే ఇంజనీయరు పూర్తిచేశాను. ఈ సంవత్సరం ఉద్యోగం కూడా దొరికింది. ప్రస్తుతం గంగ పనుల్లో - కర్నూలు క్యాంపులో ఉంటున్నాను. నా స్వంత ఊరు విజయవాడే. మీ నృత్యం గూర్చి, ప్రతి గురించి పత్రికల్లో చూచాను. మీరేమీ అనుకోకుంటే - ఇంకో మాట..."

"చెప్పండి, ఏమీ అనుకోను" - అంది రజని.

"పేరు, ప్రశస్తులు గల స్త్రీని పెళ్ళి చేసుకోవాలనుకున్నాను. ఈ కోర్కె నాకు వయసు వచ్చినప్పటి నుండి నాలో నెమరేస్తూ ఉంది. మీకు ఈ మాట కోపం కలిగిస్తే, మన్నించండి." - అన్నాడు బిడియంగా కిరణ్.

"మీ పూర్తి అడ్రసు ఇస్తే ఈ విషయం మా నాన్నగారితో ఆలోచించి వారి నిర్ణయాన్ని తెలుపుతాను." - అని రజని తన అర్థామోదాన్ని తెలిపింది.

** ** **

రజని తండ్రితో వివరాలన్నీ చెప్తున్నది. రాజారావు కుటుంబంతో హైదరాబాదు నుండి విజయవాడ చేరి అన్ని విషయాలు మాట్లాడుకున్నారు. కాని రజని కిరణ్‌తో ఒక షరతు పెట్టుకుంది.

"చూడండి కిరణ్‌గారు, నాకు పెళ్లి అయితే నా నృత్య ప్రదర్శనలకు మీరు అడ్డు చెప్పబోరు కదా? ఒక వేళ మీ కభ్యంతరమైతే ఇప్పుడే చెప్పండి" - అని మృదువుగా అడిగింది రజని.

కిరణ్ చిరునవ్వుతో - "దానికేం, మీ కోరికను నేను కాదనను. కాని నాకు ఒక సంసార జీవితాన్ని కూడా అందించాల్సిన బాధ్యత మీ కుంటుంది సుమా!"

"అంటే?" - అంది రజని.

అప్పుడు - "కిరణ్ అదేనండి మనకు వారసుడంటు ఉండాలి కదా! అన్నాడు.

"పొండి మీరు మరీను" - అంది రజని నవ్వుతూ.

అంతలో రాజారావు నవ్వుతూ - "వారసులులేని సంసారం, సంసారం ఎలా అవుతుంది. అల్లుడూ నీకేం అనుమానాలు వద్దులే. మా రజనీకి సంసారం.

అంటే అర్థం తెలియదంటావా? పెళ్ళి తరువాత అంత చెప్తావుగా"- అని అనడంతో అందరూ భోజనాలు ముగించుకుని తిరుగు ప్రయాణం చేశారు.

రజనికి పెళ్ళి జరిగి నాలుగు నెలలయింది. రజని నృత్య ప్రదర్శన భారతదేశంలోని ముఖ్య పట్టణాల్లో ఇవ్వడానికి ప్రోగ్రాం ఫిక్స్ అయింది. అన్ని పట్టణాల్లో ప్రోగ్రాములు పూర్తవడానికి దాదాపు 2 రెండు సంవత్సరాలు పడుతుంది. అంత వరకు భర్త కిరణ్‌ను ఎలా ఒప్పించాలి, అనే అనుమానం మొదలయింది రజనికి.

'గంగ' క్యాంపునుండి సాయంత్రం ప్రాజెక్టు పని ముగించుకొని భర్త ఇంటికి వచ్చాడు. భర్తకు కాఫీ ఇస్తూ రజని-

"ఏమండి మీతో ఓ ముఖ్యమైన విషయం చెప్పాలనుకున్నాను" అంటూ ఉండగానే కిరణ్ నవ్వుతూ- 'కానీ రజనీ' అన్నాడు.

"మీకు తెలియకుండా దేశంలోని ముఖ్య పట్టణాల్లో 2 సంవత్సరాల వరకు భరత నాట్య ప్రదర్శనలకు అంగీకారం తెలిపాను. మీకేమైనా అభ్యంతరమా?

"ఓస్ ఇంతేనా? ఇంతకు ముందే మన పెళ్ళి కాకముందే చెప్పాను. కదా రజనీ నా భార్య గొప్ప ప్రతిభావంతురాలైతే ఆనందమంతా నాదే" అన్నాడు కిరణ్.

అందుకేనండీ మీరు తప్పక ఒప్పుకుంటారనే నమ్మకంతో ప్రోగ్రామ్‌కు నా కన్సెంటు తెలిపాను. అని నవ్వింది రజని.

"అయితే నేను 2 సంవత్సరాలు నీకు దూరంగా ఉండాలా రజనీ?" అని బెంగ ముఖంతో ప్రశ్నించాడు కిరణ్.

"అబ్బే అలా కాదండీ రెండు సంవత్సరాలంటే మీరు పూర్తిగా 2 సంవత్సరాలు దూరముండాలని కాదండీ. ప్రోగ్రాములు కంటిన్యూగా ఉండవు. నెలకో, రెణ్ణెలకో జరిగే కార్యక్రమాల్లో 10 నుండి 15 రోజుల గ్యాపు ఉంటుంది. ఆ దినాల్లో మీ దగ్గరే నండీ" - అంది రజని కిరణ్ భుజం తట్టుతు.

"నరే రజని నీ నృత్యం ప్రోగ్రాం ఎలా ఫిక్స్ చేసుకున్నావో నాక్కూడా నీ హోంప్రోగ్రాం ఫిక్స్ చేసి మరీ వెళ్ళు. నీకై ప్రతి ప్రేక్షకుడెలా ఎదురు చూస్తాడో అలా ఈ క్యాంపులో నేను ఎదురు చూస్తాను."

అంటూ దీనంగా అడిగాడు కిరణ్.

"అబ్బా మీరు మరీను. మీకు ప్రోగ్రాం ఇవ్వకుండా నేనెలా వెళ్తా'- నంది రజని మందహాసంతో.

రజని ప్రోగ్రాంలివ్వడం దాదాపు ఏడాదిన్నర కావచ్చింది. ప్రతినెల రెణ్ణెలకోసారి ప్రాజెక్టు కాంపు వస్తూ కిరణ్ మనస్సు నొప్పించకుండా ప్రోగ్రాంలు పూర్తి చేసుకుంటుంది. తనకు పట్టణాల్లో జరిగిన సన్మానాలు, మెమెంటోలు గురించి పూస గుచ్చినట్టుగా భర్తకు చెప్పేది.

ఒక రోజు సాయంకాలం ప్రాజెక్టు నుండి తిరిగి వచ్చిన కిరణ్ రజనితో-

"చూడు రజనీ, అప్పుడే మనపెళ్ళి అయి రెండేళ్ళు గడుస్తున్నాయి. మరి నీవింకా మన వారసుడిని మరచిపోయావు" - అన్నాడు ప్రేమతో. ఆ మాటలు రజనినిని కొంత కలవరపరిచాయి.

"అబ్బే! మనమేమైనా ముసలివాళ్ళమా? మనకింకా చాలా టైముందండీ. మీకు తొందరవద్దు. మీకు తప్పకుండా వారసుడినిస్తానులెండి"- అంది చిరునవ్వుతో.

రజని రెండు సంవత్సరాల ప్రోగ్రాం పూర్తి చేసుకుని క్యాంపుకు వచ్చి వారం రోజులయింది. భార్యాభర్తలు అన్యోన్యంగా ఉన్నప్పటికీ కిరణ్‌కు తాను తండ్రి కావా



అప్పటి వరకూ అనర్గళంగా పాఠంచెప్పిన లెక్చరర్ "ఆ! ఇక నే చెప్పినదాంట్లో ఏవైనా అనుమానాలు ఉంటే అడగండి! అన్నాడు.

ఓ విద్యార్థి వినయంగా లేచి, "అసలు ఇప్పటి వరకూ మీరు ఏం చెప్పారన్నదే అనుమానం సార్" అంటూ తన అనుమానాన్ని బయటపెట్టాడు.

లనే కోరిక రోజురోజుకు బలం పుంజుకుంటూంది. అకస్మాత్తుగా ఒక రోజు రజని కడుపు నొప్పితో బాధపడింది. ఉదయాన్నే కిరణ్ రజనీని లేడీ డాక్టర్‌తో పరీక్ష చేయించాడు. డాక్టర్ పరీక్ష చేసిన తర్వాత కిరణ్‌తో పిడుగులాంటి వార్త చెప్పింది. ఇక రజనీకి భవిష్యత్తులో పిల్లలు కారనీ, ఆమె గర్భ సంచి తొలగించాల్సి వస్తుందని అంది డాక్టర్.

"డాక్టర్, ఏమీ మీరంటున్నది?" అన్నాడు కిరణ్ భయంతో.

"అవునుకిరణ్ గారు. ఆమె గర్భ సంచి దెబ్బతిన్నది. బహుశా నాలుగైదు సార్లు అబార్షన్లు జరిగినట్లు రిపోర్టులు తెలుపుతున్నాయిఉ-" అంది డాక్టర్ రిపోర్టులు చూస్తూ.

ఏమిటండీ, అబార్షన్లా?" అన్నాడు కిరణ్ ఆశ్చర్యంతో.

"అవును. నాకేమో అదే అనుమానము" అంది డాక్టరు.

-'మరి ఆపరేషన్ ఈ రోజే చేస్తే బాగుంటుంది."

"సరే మీ ఇష్టం. ప్రాణాపాయమేముండదు కదండీ" అన్నాడు విచారంతో కిరణ్.

"అబ్బే అలాంటి అనుమానమే మీకేం అక్కర్లేదు" అంటూ డాక్టర్ ఆపరేషన్‌కు సిద్ధం చేసింది. ఆపరేషన్ పూర్తైత కోలుకున్న తర్వాత రజని తిరిగి క్యాంపుకు వచ్చింది.

కిరణ్ రజనితో-

"రజనీ, డాక్టర్ నీకు ఆపరేషన్ ఎందుకు చేసిందో దాని ఫలితం తెలుసుగా-'

"అవును తెలుసు"- అంది మూగవోయిన గొంతుతో.

"మరి అబార్షన్లమాట"- అన్నాడు కిరణ్.

"అదీ నిజమే-" అంది రజని.

"ఎందుకిలా చేశావు రజనీ?" అన్నాడు కిరణ్ ఆదుర్దాతో.

"ప్రెగ్నెన్సీ వస్తే నా ప్రోగ్రాంకు ఇబ్బంది కలుగుతుందని, ఆ అవకాశం మళ్ళీరాదనీ, అలా చేశానండీ, వేరే ధురుద్దేశమేమీ లేదు. కాని ఫలితం ఇలా ఉంటుందనుకుంటే నేనలా చేసేదాన్ని కాదండీ"- అని బోరున ఏడ్చింది రజని.

కిరణ్ ఆమె బాధని అర్థం చేసుకుని, "పోనీలే రజనీ, మన అదృష్టం ఎలా ఉంటే అలా జరుగుతుంది. నాకీ జన్మలో వారసుడు లేడనుకుంటాను. ప్రపంచంలో ప్రతి వాడికీ పిల్లలుండాలని ఉందా?" అని రజనీని ఓదార్చాడు కిరణ్.

"ఏమండీ నేను హైదరాబాద్ వెళ్తాను. ఒకవారం రోజులుండి వస్తాను నాన్నకు అన్ని విషయాలు చెప్తాను. నాక్కూడా కొంత మనసు కుదుట పడుతుంది."-అంది రజని దీనంగా.

"సరే,నీ ఇష్టం. రేపే కానీ నీ ప్రయాణం. కాని రజనీ, జరిగిందంతా మర్చిపో. ప్రతి సారి నీకు దుఃఖం కలిగించే విషయం గుర్తు తెచ్చుకో వద్దు."-అన్నాడు కిరణ్ కొంత హెచ్చరికగా.

★ ★ ★

రజని హైదరాబాద్ చేరి తల్లిదండ్రులతో అన్ని వివరాలు చెప్పింది. రాజారావు కూతురికి జరిగిన అన్యాయానికి చాలా బాధపడ్డాడు. ఒకరోజు రజనీ తన తండ్రితో-

"నాన్నా! నీతో ఒక ముఖ్యమైన విషయం చెప్పాలని ఉంది"- అంది.

"కానీ, అమ్మా నీ మాట నేనెప్పుడు కాదన్నాను".

"కిరణ్‌పై నీ అభిప్రాయం నాన్న" అంది రజని.

"చాలా మంచివాడు. ఇతరుల మనస్సు నొప్పించడు. ముఖ్యంగా-భార్యనుఅసలు నొప్పించడు"-అన్నాడు వెంటనే రాజారావు.

"కాని, ఆయనకు నా వల్ల ఒక అన్యాయం జరిగిపోయింది. నేను ఆయనకు వారసుడిని ఇవ్వలేకపోయాను"-ఉ అంది రజని.

"ప్రస్తుతం మనం చేయగలిగిందేమిటమ్మా". అన్నాడు రాజారావు ప్రశ్నార్థకంగా.

"ఏం లేదు నాన్న. మన రంజిత డిగ్రీ చదువు ఈ సంవత్సరం పూర్తవుతుంది కదా! కిరణ్‌కు అందం, మంచితనం, పెద్ద ఉద్యోగం అన్నీ ఉన్నాయి. కాని ఒక్కటే ఆయనకు లోటు. వారసుడిని ఇవ్వలేని భార్యను నేను. ఆ లోటును పూర్తి చేయటానికి రంజితను ఒప్పించాలి మనం"- అని ఆగింది రజని.

"అంటే మీ చెల్లిని కిరణ్ కిచ్చి పెళ్లి చెయ్యమంటావా రజనీ? పెళ్లి అనేది నూరేళ్ల పంట. రంజిత కూడ నీలా చదువుకున్నదే. నీకున్న ఆలోచనలూ, ఊహలూ దానికుంటాయి. ఈ విషయంలో సమాధానం చెప్పాల్సింది నేను కాదమ్మా. రంజనినే అడుగు ఆమె ఇష్టపడితే నాకభ్యంతరం లేదు."- అన్నాడు రాజారావు.

రజనికి తండ్రి మాటలతో కొంతంత ధైర్యం వచ్చింది. రంజిత సాయంత్రం కాలేజి నుండి రాగానే రజని చెల్లెల్ని వెంబడిస్తూ "రంజిత, రంజితా" అందీ.

"ఏమక్కా, ఈ రోజేదో హుషారుగా ఉన్నావు"-అంది రంజిత.

"నీతో ఓ మాట, ఓ మంచిమాట"- అంది రజని.

"ఏమా మంచిమాట"- అని కొంత కుతూహలంగా అడిగింది రంజిత.

"బావపై నీ అభిప్రాయం!"-అని ప్రశ్న వేసింది రజని.

"బావగారు చాలా మంచివారు, దయామయుడు, ప్రతిభావంతుడు. చాలా?"-అంది రంజిత పొగడుతూ.

"చాలు, కానీ, నీతో ఓ మాట"

"చెప్పక్కా! ఏమిటది?"

"మీ బావను నీవు పెళ్ళి చేసుకోవాలని నా కోరిక"అని నంగుతూ అంది రజని.

నిర్ఘాంతపోతూ రంజిత- "ఏమిటీ, బావకు పెళ్లయింది కదా"-అంది.

"పెళ్లయింది, కాని ఆయనకు వారసుడు లేడు".

"వారసుడికై నేను పెళ్లి చేసుకోవాలా?"అని కొంత కటువుగా అడిగింది రంజిత.

"రంజితా, నేను నిన్ను అన్ని విధాల అర్థిస్తాను. నా స్థానంలో నీవే ఉందువు కానీ"-అని బుజ్జగింపుగా అంది రజని.

"అంటే నీవు దూరంగా ఉంటావా? త్యాగం చేస్తావా?" అనడిగింది రంజిత.

"నీవు ఏది కోరినా అది చేస్తాను చెల్లీ. కిరణ్ చాలా మంచివాడు. ఆయన కోరికను నీవు తీర్చాలి" అని దీనంగా వేడుకున్నది రజని.

"సారీ అక్కా! ఒకసారి పెళ్లయిన వాడిని నేను పెళ్లి చేసుకోను. నీవంటే. బావంటే అమిత గౌరవం, ప్రేమ. కానీ ఈ విషయంలో కాదు. క్షమించక్కా. అంటూ రంజిత తల్లి ఉన్న పెరట్లోకి వెళ్లిపోయింది.

రజనికి మనసులో మనసు లేదు. తనలో: తాను- 'నేనెందుకు బతకాలి?' ఎవరికై బతకాలి? కిరణ్ కోరికను తీర్చలేకపోయాను. నేను బ్రతికుండగా ఏ స్త్రీ పెళ్లి చేసుకుంటుంది కిరణ్‌ని?'

తాను ఈప్రపంచం నుండి నిష్క్రమించడమే శరణ్యం. కిరణ్‌కు వారసుడు కావాలంటే తాను కిరణ్‌కు శాశ్వతంగా దూరం కావాల్సిందే అన్న నిర్ణయానికి వచ్చింది రజని.

ఆ రోజు రాత్రి అంతా నిద్రపోయారు. కాని రజనికి నిద్ర పట్టడం లేదు. ఏం చేయాలో తోచలేదు. ఎంతసేపటికి నిద్ర పట్టలేదు. ఉదయాన్నే అందరు నిద్ర నుండి లేచారు. కాని రజని ఇంకా నిద్ర నుండి లేవలేదు. తల్లి రామలక్ష్మి రజని జీవితాన్ని దిగులును తలుచుకుంటూ- ఆప్యాయతతో "రజనీ, రజనీ" అని లేపింది. కాని రజనీ నోటి నుండి నురుగు పొంగుతూ ఉంది.

"రజనీ" అని బిగ్గరగా తల్లి కేక పెట్టింది. అందరూ అక్కడికి చేరారు. పక్కలో నిద్రమాత్రల సీసా.

"అంతా అయిపోయింది" అని తల్లి భర్త రాజారావును పట్టుకొని బావురుమన్నది. రంజిత అక్క పక్కలో ఉన్న చీటీని చూచింది. దాన్ని విప్పి చూచింది. దానిలో ఇలా ఉంది:

"డియర్ కిరణ్!

ప్రతి మనిషీ జీవితంలో ఏదో సాధించాలనుకోవడం మామూలే. నేను కూడా పేరు ప్రఖ్యాతులకై పెనుగులాడాను. కాని నా సంసార జీవితానికి నేను కోరుకున్న ప్రతిష్ఠ అడ్డు వస్తుందని ఎన్నడూ ఊహించలేదు. నాన్నగారు నాకు చిన్నప్పుడే చెప్పారు. తల్లి దండ్రుల మాటలు వినక ఎవరు సొంత నిర్ణయాలు తీసుకుంటారో వారి జీవితాలకు వారే బాధ్యులౌతారని. అక్షరాల ఆ మాటలకు నా జీవితానికి నేనే బాధ్యురాలను. మీ మంచి మనస్సుకు, మీ ఔదార్యానికి నేను వేయి జన్మలు ఋణపడి ఉంటాను. మీరు నా కోరికను కాదనలేదు. నా మనస్సును నొప్పించలేదు. కాని మీ కోరికను-అదే మీ వారసుడిని ఇవ్వలేకపోయాను. నన్ను మన్నించండి. మీ కోరిక తీరాలంటే నేను బ్రతికి ఉండగా జరిగే పనిలా కనబడటం లేదు. భార్య ఉండగా మరో స్త్రీ భార్యగా ఉండటానికి అంగీకరించడం సాధ్యం కాదనిపించింది. అందుకే నేను మీకు శాశ్వతంగా దూరంగా వెళ్ళి మీ కోరికను తీర్చేందుకు మార్గం కల్పించాను. నా నిర్ణయం తప్పనుకుంటే దయతో నన్ను క్షమించండి"

నీ
రజని. ●